

19 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,8 ఫిబ్రవరి 2026
8 పేజీలు


## కల్తీ విత్తనాలు సరఫరా చేసే వారిపై

# క్రిమినల్ కేసులు







- జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- పోలవరం నిర్వాసితుల ఆర్అండ్ఆర్‌పై ఒకరోజు ప్రత్యేక సదస్సు
- సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల, మంత్రి పార్థసారధి,ఎంపీ

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో నాణ్యతలేని, కల్తీ విత్తనాలు సరఫరా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం జిల్లా సమీక్షా సమావేశం ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయం,అనుబంధరంగాలు,గృహనిర్మాణం, రెవిన్యూ, పోలవరం ప్రాజెక్ట్ ఆర్అండ్ఆర్, తదితర అంశాలపై సమీక్ష జరిగింది. ఈసందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో నాణ్యతలేని, కల్తీవిత్తనాలుకారణంగా ఏఒక్కరైతు కూడా నష్టపో కూడద న్నారు.కల్తీ విత్తనాలు సరఫరాచేసేవారిపై క్రిమినల్ కేసులునమోదు చేయడంతోపాటు పీడి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలనీ, నష్ట పోయిన రైతులకు సంబంధించి కంపెనీల నుండి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో ఇంకా పెండింగ్ లో ఉన్న 22ఎ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. 22ఎ భూ సమస్యలలో ఏలూరు నియోజకవర్గంలో దేవాదాయ శాఖకు సంబందించిన కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చేపట్టిన పేదల గృహాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలన్నారు. ఏలూరులో టిడ్కో గృహాలను పూర్తిచేసి లబ్దిదారులకు త్వరితగతిన అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మట్టి అక్రమ రవాణాపై నిఘాఉంచాలన్నారు. ద్వారకా తిరుమల మండలం లోని రాయలచెరువు అభివృద్ధిలో భాగంగా చెరువుపూడికతీసి, చెరువు లోని మట్టితో గట్లు ఎత్తుపెంచి అభివృద్ధి చేయాలన్నారు. అక్రమంగా తరలిస్తున్నారు ఆరోపణలపై విచారణచేసి తగుచర్యలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు

- తరువాయి 2లో..

## కూటమిలోకి వైసిపి నేత

# మట్టా సత్తిపండు ?

### ఎమ్మెల్యే బాలరాజుతో తేనీటి విందు చర్చలు !



**కొయ్యలగూడెం, మేజర్‌న్యూస్ :** కొయ్యలగూడెం మాజీ ఎంపీపీ,వైసిపి నేత మట్టా సత్యనారాయణ (సత్తిపండు) ఇంటి వద్ద ఇటీవల జరిగిన తేనీటి విందులో ఎమ్మెల్యే చిర్రిబాలరాజుపాల్గొనడం చర్చనీయాంశ మైంది. ఆ పార్టీ ముఖ్యనాయకులు, మండల స్థాయి నాయకులు,ఆ విందులో పాల్గొన్నారు. విందు మధ్యలో బాలరాజు,సత్తిపండు లోపలి గదిలోకి వెళ్ళి కొంతసేపు ప్రశాంతంగా చర్చించుకున్నట్టు సమాచారం. ఎమ్మెల్యే వెళ్లిన తరువాత,సత్తిపండు తన సన్నిహితులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే తనను జనసేన పార్టీలోకి ఆహ్వానించారని, తాను ఆలోచించు కుని చెబుతానని ఆయనకు వివరించానని సత్తిపండు వారితో అన్నట్లు తెలిసింది. ఈసంఘటన గత నెల26నసాయంత్రం 6గం.లకు జరిగింది. ఎమ్మెల్యే బాలరాజు సత్తిపండుకు ఫోన్ చేసి, నేను మీ ఇంటికి టీకి వస్తున్నానని చెప్పారని, సత్తిపండు కూడా ఆయనను ఆహ్వానించారని సత్తిపండు వర్గీయులు చెబుతున్నారు.ఇరువర్గాలవారి అనుచరుల కథనం ప్రకారం ఎమ్మెల్యే బాలరాజు సత్తిపండును

- తరువాయి 2లో..

## మైనర్ బాలికలను

# మోసగించిన ఇద్దరి అరెస్టు

- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం
- లాడ్జికి తీసుకెళ్లి లైంగిక వేధింపు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** మైనర్ బాలికలకు మాయ మాటలు చెప్పి లాడ్జికి తీసుకువెళ్లి లైంగికంగా వేధించిన కేసులో ఇద్దరు యువకులను పోలీసుల అరెస్టుచేశారు.దీనికి సంబంధించిరూరల్ సీఐ కార్యాలయంలో శనివారం సిఐ దుర్గాప్రసాద్ వివరాలను వెల్లడించారు. మొగల్తూరుకి చెందిన దుర్గాప్రసాద్ అనే వ్యక్తితోయలమంచిలి మండలం దొడ్డిపట్ల హైస్కూల్లో చదువుతున్న ఒక మైనర్ బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఈబాలికను నర్సాపురం రమ్మని ఆ వ్యక్తి కోరగా మరొక బాలికను తోడు తీసుకుని వచ్చింది.

- తరువాయి 2లో..

## 9న జిల్లా,డివిజన్, మండల స్థాయిలలో

# పీజిఆర్ఎస్ రద్దు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఈనెల 9న రాష్ట్ర ముఖ్య మంత్రి అధ్యక్షతన నిర్వహించనున్న వర్చువల్ కలెక్టర్ కాన్ఫరెన్స్‌కు జిల్లాలోని అధికారులు అందరూ హాజరుకావలసి ఉన్నందున పిజిఆర్ఎస్ రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.


ప్రజలు ఈ విషయాన్నిగమనించి,ఫిర్యాదులు అందజేయడానికి ఎవరు జిల్లా కలెక్టరేట్, డివిజన్, మండల కార్యాలయాలకు రావద్దని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెదవేగి గురుకుల పాఠశాలలో

# విద్యార్థి ఆత్మహత్య

- వసతిగృహం గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని మృతి
- ఉపాధ్యాయులే కారణమంటూ విద్యార్థి కుటుంబ సభ్యుల ఆగ్రహం





**పెదవేగి, మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా పెదవేగి మండలం పెదవేగిలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయశీ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం ఉదయం 9గంటల సమయంలో తలతిరుగుతోందంటూ తోటి విద్యార్థులకు చెప్పిన ఆ విద్యార్థి, తరగతి గదికి వెళ్లకుండా విశ్రాంతి తీసుకుంటానని వసతిగృహంలోనికి వెళ్లాడు. ఉదయం 9.30గంటల సమయంలో వసతిగృహంలోని సీలింగ్ ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫ్యానుకు వేలాడుతున్న విద్యార్థినిగమనించిన 9వ తరగతి విద్యార్థిఉపాధ్యాయులకు సమాచారం అందించాడు. ఉపాధ్యాయులు వెంటనే అతనిని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. భీమడోలు మండలం పూళ్లగ్రామానికి చెందిన ఈపుచర్ల రమేష్

- తరువాయి 2లో..

# పాలకొల్లు మాంటిస్సోరిలో ఫేర్వెల్ డే






**పాలకొల్లు, మేజర్ న్యూస్:** మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థుల్లో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు అత్యంత ఉత్సాహభరిత వాతావరణ మధ్య ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమవరం అన్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్ సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు సుమారు ఆరు ఏడు సంవత్సరాలు పాటు టెన్త్ నుంచి ఇంజనీరింగ్ వరకు లేదా మరేదన్న డిగ్రీ కంప్లీట్ అయ్యేవరకు ఎంత కష్టపడి చదువు పూర్తి చేస్తారో దాని మీదే ఆ వ్యక్తి తాలూకా 60, 70 సంవత్సరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు అందరూ కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తమ విద్యని కొనసాగించాలని అన్నారు. ఉన్నతమైనటువంటి లక్ష్యాలు ఏర్పరచుకుని, లక్ష్యాల సాధన కోసం ఇష్టపూర్వకంగా పనిచేస్తూ ముందుకు సాగినప్పుడు జీవితాంతం సంతోషకరంగా జీవన ప్రయాణం కొనసాగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అక్కడికి మీరు డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ డైరెక్టర్ చిలుకూరి కుమార్ ప్రిన్సిపల్ కిషోర్, రామారావు, షణ్ముఖ సాయి అధ్యాపక సిబ్బంది పలువురు అతిథులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 12న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, 2020 విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలని ఈనెల 12 తేదీన కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు తెలిపారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఏలూరు హెడ్ వాటర్ వర్క్స్ (పంపులు చెరువు) వద్ద ఏఐటీయూసీ అనుబంధ ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్యకర్తలు సమ్మె కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం చేశారు. సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 9 సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మున్సిపల్ కార్యాలయం నుండి మోటర్ సైకిల్ ర్యాలీ జరుగుతుందని ర్యాలీలో కార్పొరేషన్ ఉద్యోగ సిబ్బంది పాల్గొనాలని అప్పలరాజు కోరారు. సమ్మె ప్రచార కార్యక్రమంలో ఏఐటీయూసీ,జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్




యూనియన్ నాయకులు,కార్యకర్తలు ఎస్ఎంవి సుబ్బారావు,బంగారు గోపి, వి నాగరాజు,వీ.రవీంద్ర,ఎన్ నారాయణ, కే బాలాజీ, జె ప్రసాద్, యేసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెదవేగి గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య

మొదటిపేజి తరువాయి

కుమారుడు అజిత్.. పెదవేగిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం తలతిరుగుతోందంటూ తరగతిగదికి వెళ్లకుండావిశ్రాంతి తీసుకుంటా నంటూ సహచర విద్యార్థికి చెప్పి, వసతి గృహానికి వెళ్లాడు. అక్కడ మూడు కండువాలను ఒకదానికొకటి 'ముడివేసి, సీలింగ్ ఫ్యానుకు కట్టి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాను వేలాడుతున్న అజిత్ను చూసిన 9వ తరగతి విద్యార్థి ఉపాధ్యాయులకు సమాచారం అందించడంతో అతనిని ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు. అయితే అజిత్(15) అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పెదవేగి సీఐ సీహెచ్ రాజశేఖర్ ఆస్పత్రిలో అజిత్ మృతదేహాన్ని పరిశీలించి వైద్యులనుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆత్యహత్య జరిగిన గురుకుల విద్యాలయంలోని వసతిగృహాన్ని పెదవేగితహసీల్దారు ఎసి.భ్రమరాంబ, ఎస్ఐ ఎం.హరిగోపాట్లు పరిశీలించి, మృతికి గల కారణాలపై ఆరా తీశారు.

శనివారం ఉదయం అఖిత్ వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన అనంతరం విచారంగా ఉన్నాడని ఉపాధ్యాయులు చెప్తున్నారు. అంతలోనే ఆ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేశామని, మృతికిగల కారణాలపై ఆరా తీస్తున్నామని పెదవేగి ఎస్సై ఎం.హరిగోపాల్ తెలిపారు.

# కల్తీ విత్తనాలు సరఫరా చేసే వారిపై క్రిమినల్ కేసులు

మొదటిపేజి తరువాయి

మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాకు ఎటువంటి కొరతా లేకుండా చూడాలని, ప్రతీ పిఏసిఎస్‌లలో ఏ మేరకు అవసరం, ఎరువులు పంపిణీ, నిల్వ, తదితర వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. షెడ్యూల్డ్ కులాల కాలనీలలో పేదల ఇళ్లకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని, గతంలో సగం పూర్తి ఐన ఎన్టీఆర్ గృహాలకు సంబంధించి బిల్లులు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఎరువుల సరఫరాకు కొరత లేకుండా చర్యలు తీసుంటున్నామన్నారు. ఎరువులను అధిక ధరకు అమ్మే వారిపై 6ఎ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత సమస్యను పరిష్కరించాలన్నారు. ద్వారతిరుమల రాయల వారి చెరువులో మట్టి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలు చేపట్టాలన్నారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో ఇల్లకాలనీలను మెరక చేయాలన్నారు. కొల్లేరు 5వ కాంటూరులో రోడ్ల అభివృద్ధి చేయాలన్నారు. మండవల్లి మండలంలో 6 ఎకరాల గ్రామ కంఠం భూమిని పేదలకు ఇళ్లస్థలాలుగా మంజూరు చేయాలనీ కోరారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో 22ఎ భూ సమస్యలకు సంబంధించి దేవాదాయ శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు నాసిరకం కొబ్బరి మొక్కలను అందించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు-పంగిడిగూడెం , ఏలూరు-పెరికీడు రోడ్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని పెదనింద్రకొలనులో పేదల కాలనీలో 20 అడుగులు రోడ్డు, 10 అడుగుల రోడ్డుకు తగ్గించారని,కాలనీలో కొంతమంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు తీసుకోలేదని,వారి స్థానంలో అర్హులకు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ,డీఎఫ్ఓ సందీప్ రెడ్డి,డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ లు అచ్యుత్ అంబరీష్, రమణ, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూటమిలోకి వైసిపి నేత మట్టా సత్తిపండు ?

మొదటిపేజి తరువాయి

తన పార్టీలోకి ఏకపక్షంగానే ఆహ్వానించారని, ఇరు వర్గాల అనుచరులు ఒకే మాటగా చెబుతున్నారు. 1995-2000 సం.రాల మధ్య మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేసిన సత్తిపండు,2006-2011 సం.రాల కాలంలో మండల ఎంపీపీగా ఎన్నికయ్యి పనిచేశారు. ఆ తరువాత ఎంపీ కావూరి సాంబశివరావు ఆశీస్సులతో జౌళి,చేనేత డవలప్ మెంటు కార్పొరేషన్ డైరెక్టరుగా నియమితులయ్యారు. 2014 ఎన్నికల తరువాత సత్తిపండు నాటి టీడీపీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన రెండు పర్యాయాలు పోలవరం మార్కెట్ కమిటీకి ఉపాధ్యక్షునిగా పదవులు నిర్వహించారు.

ప్రస్తుతం ఆయన వై.సీ.పీలో ఉన్నారు. ఆయన సతీమణి వనజాలక్ష్మి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. ఆయనను జనసేనలో చేరిక గురించి, ఫోన్ ద్వారా సంప్రదించగా, తన ఆలోచనలు అన్నీ మీకు తెలుసని చమత్కరించారు. త్వరలో నిర్ణయం ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆయన సన్నిహితులు మాత్రం ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణతో సత్తిపండు మాట్లాడతారని,ఆయన సలహా,సూచనల మేరకు ఆయన త్వరలో నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. సత్తిపండు జనసేనలో చేరటం దాదాపు ఖరారు అయ్యిందని, ముహూర్తం చూసుకుని చేరటమే తరువాయి అని ఆయనకు అత్యంత సన్నిహితులు ఒకరు వెల్లడించారు. మండలంలో జనసేన పార్టీకి స్వంతంగా బలం లేదు. కూటమిలోని మిత్రపక్షాల బలగమే వారికి అండగా ఉంటుంది. అందువల్ల మండలంలో జనసేన పార్టీని బలోపేతం చేయడానికి తగిన నాయకుడిని ఎమ్మెల్యే బాలరాజు గత కొంతకాలంగా అన్వేషిస్తున్నారని ఆ పార్టీలోని కొందరు నాయకులు చెబుతున్నారు. ఆ క్రమంలోనే సత్తిపండు నాయకత్వ లక్షణాలను,నాయకత్వ పటిమను ఎమ్మెల్యే గుర్తించి,ఆయనను స్వయంగా తానే పార్టీలోకి అహ్వానించారని పార్టీలోని కొందరు ముఖ్య నాయకులు చెబుతున్నారు.

అయితే, సత్తిపండు చేరికపై కొందరిలో అసంతృప్తి,అసమ్మతి నెలకొని ఉందని ఆ విషయం వారు బయటకు చెప్పలేక మథన పడుతున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా సత్తిపండు వైసీపీకి రాజీనామా చేసి, కూటమిలోని జనసేన లోకి చేరటం దాదాపు ఖరారయ్యిందని అంటున్నారు. ఈ విషయాన్ని సత్తిపండు వర్గీయులు కూడా కాదనకపోవడం విశేషం.

# మైనర్ బాలికలను మోసగించిన ఇద్దరి అరెస్టు

మొదటిపేజి తరువాయి

అక్కడి నుండి మొగల్తూరు లాడ్జికి తీసుకెళ్లి దుర్గా ప్రసాద్ అనే వ్యక్తి అతని స్నేహితుడు రాజేందర్ లాడ్జిలో వేరువేరుగా రూమ్‌లు తీసుకుని లైంగిక వాంఛలు తీర్చుకున్నా రు. మరుసటి రోజు వారిని పేరుపాలెం బీచ్‌కి తీసుకెళ్లి కొంతసేపు అక్కడ గడిపినట్లు సీఐ తెలిపారు. 2రోజులు ఈ బాలికలు స్కూలుకు రాకపోవడంతో ఉపాధ్యాయులుతల్లిదండ్రులకుసమాచారం అందించారు. విషయం ఆరా తీయగా ఇద్దరు వ్యక్తులు వీరిని మోసగించినట్లు తేలడంతో బాలికల తల్లిదండ్రులు ఈనెల మూడున పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం గత నెల 22న జరిగినట్లు సీఐ తెలిపారు.

వీరిద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. రికార్డులు, సీసీ కెమెరాలు,ఐడి కార్డులు తీసుకోకుండా రూములు అద్దెకు ఇస్తున్న లాడ్జి యజమానులపై త్వరలో చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఎవరైనా లాడ్జికి రూము కోసం వస్తే పూర్తి వివరాలు తీసుకుని, ముఖ్యంగా మైనర్ బాలికలు వస్తే సంబంధిత ఐడి కార్డులు తీసుకొని నమ్మకం కలిగిన అనంతరం రూములు ఇవ్వాలని లాడ్జి యజమానులకు సిఐ సూచించారు. కొన్ని సందర్భాలలో అవసరాలను బట్టి తండ్రి లేదా బంధువులు పిల్లలను తీసుకువస్తారని, విషయాన్ని పూర్తిగా పరిశీలన చేసిన అనంతరం రూములు ఇవ్వాలని, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసే లాడ్జి యజమానులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సిఐ దుర్గాప్రసాద్ హెచ్చరించారు. మొగల్తూరు ఎస్సైలు జి వాసు, నాగలక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణపై పోలీసుల అవగాహన





**భీమడోలు,మేజర్ న్యూస్ :** రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ 216/ఎ. జాతీయ రహదారిపై భీమడోలు రైల్వే గేట్ సమీపంలో శనివారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు,సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె.విల్సన్. తెలిపారు. ఈసందర్భంగా హెల్మెట్లు ధరించకుండా వాహనాలపై ప్రయాణిస్తున్న వారిని గుర్తించి వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని సి.ఐ.తెలిపారు. హెల్మెట్ధరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని వారికి సూచించామన్నారు.అవగాహన కల్పించామన్నారు. హెల్మెట్లు ధరించని వారికి జరిమానాల విధించకుండా, వారితో హెల్మెట్లు కొనుగోలు చేయించామన్నారు. ఇకపై హెల్మెట్లు ధరించకుంటే చర్యలు ఉంటాయని వారిని హెచ్చరిం చామన్నారు. ఇదే క్రమంలో సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడుపుతున్న వారికి రహదారి భద్రతపై అవగాహన కల్పించామన్నారు. అతివేగం, నిర్లక్ష్యం, హెల్మెట్లు ధరించకుండా ప్రయాణం చేయడం వల్ల పలువురు చనిపోతున్నారని, దీని నివారణకు వాహనదారులు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని,దీని కారణంగా వాహన యజమానులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.ఐ. మదీనా భాష,ఎ.ఎస్.ఐ . హనుమంత రావు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందిన ఘటన ఏలూరు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. రైల్వే స్టేషన్ మాస్టర్ వచ్చిన సమాచారంతో రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు మృతుడు చామన చాయ రంగు ఉండే అయిదు అడుగుల ఆరంగుళాలు ఎత్తు ఉంటాడని వివరాలు తెలిసినవారు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ 9989109912 నెంబర్కు సంప్రదించాలని సూచించారు.మృత దేహాన్ని ఏలూరు సర్వేజనాస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా సమ స్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 12వ తేదీన నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆయన శనివారం పర్యటించారు. దీనిలో భాగంగా పాతూరు వద్ద గల పౌరసరఫరాల సంస్థ హమాలీలు, కార్మికులు, సిఐటియు కార్యకర్తలతోకలిసిగోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పన్నుల శాఖ సహాయ కమిషనర్గా పెద్దతాడేపల్లికి చెందిన రమ్యశ్రీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్;** తల్లిదండ్రుల ప్రోత్సాహం సహాయ సహకారాలతో ఉన్నత స్థితికి చేరానని రాష్ట్ర పన్నుల శాఖ సహాయ కమిషనర్గా ఎన్నికైన జలాది రమ్యశ్రీ తెలియజేసింది. అత్యంత సాధారణ కుటుంబంలో జన్మించి, ఎటువంటి గడ్డు పరిస్థితులు ఎదురైనా సరే అకుంఠిత దీక్ష, అంకితభావం, లక్ష్యసాధనతో, దృఢ చిత్తం ఉంటే ఎటువంటి అద్భుతాలు సృష్టించ వచ్చో రమ్య శ్రీ నిరూపించారని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.యేసుబాబు తెలియజేశారు. పెదతాడేపల్లి గ్రామానికి చెందిన జలాది రమ్యశ్రీ ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర టాక్స్ సహాయ కమిషనర్ గా ఎన్నికైన సందర్భంగా కమిషనర్ ఏసుబాబు వారి సిబ్బంది ఆమె నివాసానికికి వెళ్లి అభినందనలు తెలియజేశారు. రమ్యశ్రీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేత లక్ష్యమే విద్యాంజలి : ఎంఈఓ 2 రామకృష్ణ



**పెంటపాడు, మేజర్ న్యూస్;** ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయటానికే ప్రభుత్వం విద్యాంజలి కార్యక్రమం ప్రవేశపెట్టిందని పెంటపాడు ఎంఈఓ2 టి.వి రామకృష్ణ పేర్కొన్నారు. పెంటపాడు పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ రామకృష్ణ మాట్లాడుతూ సమాజాన్ని పాఠశాలను సమన్వయశీ చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. విద్యాంజలి యాప్లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజంలోని వ్యక్తులు వాలంటీర్లుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా ఆశక్తి కలిగిన వాలంటీర్లు అవసరం కల్గిన పాఠశాలలో వారి ఆసక్తి మేరకు విద్యా బోధన చేయవచ్చని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ రిసోర్స్ పర్సన్స్ గా సిరిమామిళ్ల పెద్దిరాజు, మురళి కృష్ణ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి.ఆర్పిలు చిట్టమ్మ, రాజు,వాసు,బాలు,సాయి, అలగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను ఎట్టి పరిస్థితుల్లో పేక్షించేది లేదు

**– డిపిఎంఓ డా.సి.హెచ్ ధనలక్ష్మి**



**భీమవరం,మేజర్ న్యూస్ :** డిపిఎంఓ డా.సి.హెచ్ ధనలక్ష్మి అధ్యక్షతన డివిజన్ స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సంఘం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.పి.ఎం.ఓ డా. సిహెచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్నీ స్కానింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. డెకాయి ఆపరేషన్లు క్రమం తప్పకుండా చేస్తూ ఉండాలని, ఆడ పిల్లల నిష్పత్తి తకువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంత ప్రజలలో అవగాహనా కార్యక్రమములు నిర్వహించాలని ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసి వారి కేంద్రలో ఉన్న రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించేలా గోడ పత్రికలు హోర్డింగులు, వాణిజ్య ప్రకటనలు చేసినా పి. సి. పి.ఎన్.డి. టి. చట్టం 1994 మరియు నిబంధనలు,1996 క్రింద స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. ఈ సమావేశంలో డా.కె.ప్రవీణ్ కుమార్, డా.ఎం.వెంకటేశ్వరులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామికి వెండి చటారి బహూకరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని దేవులపల్లి శ్రీ దాసాంజనేయ శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారికి శనివారం 17వ వార్షికోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ దోరేపల్లి లక్ష్మీనారాయణ,గంగా పార్వతి దంపతులు స్వామివారికి వెండి చటారిని బహూకరించారు. దేవస్థానం లో ఆలయం శాశ్వత ధర్మకర్తలు కర్పూరం నాగరాజు,ఆంజనేయ గుప్తాలు ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఆరవల్లి శ్రీనివాసాచార్యులు, సముద్రం ప్రసాద్ శర్మలు జరిపించారు.

# దాతల సహకారంతో పి -4 విధానాలు అమలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి-4 విధానాన్ని దాతల సహకారంతో టిడిపి ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ అన్నారు.స్థానిక 29వ వార్డులో వికలాంగులకు వీల్ చైర్లు టిడిపి ఆధ్వర్యంలో శనివారం అందించారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఇవే కాకుండా పి -4 విధానంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ పార్టీని ముందుకు తీసుకువెళతామని తెలిపారు.దాత దాకారపు కృష్ణ మాట్లాడుతూ టిడిపి ఆధ్వర్యంలో తాను మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతానని, ఎవరికైనా ఎటువంటి అవసరం వచ్చిన పట్టణ టిడిపి వారిని సంప్రదించాలని వారు దాతలు సహకారంతో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెనుమర్తి రామ్ కుమార్,రావూరి కృష్ణ,బొబ్బర రాజ్ పాల్ కుమార్, పరిమి సత్తిపండు,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి, రాజాన పండు,మారిశెట్టి సత్య నారాయణ, మానికల నాగేశ్వర రావు,పాతూరి అంబేద్కర్, చెరుకూరి శ్రీధర్, షేక్ యాకుబ్, అల్లూరి రామకృష్ణ,చేను ప్రసాద్, పొదిలి ఫణి కుమార్,వార్డు అధ్యక్ష ,కార్యదర్శులు పంపాని మంగేశ్వరి,ననుబోలు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలి





**– సాంప్రదాయ మిల్లింగ్ నుండి వినూత్నంగా ఆలోచన చేసి వ్యాపారాన్ని విస్తరించుకోవాలి**

**కాళ్ల,మేజర్‌స్యూస్ :** కాళ్ల మండలం పెద్దఅమీరంలోని నిర్మలాదేవి ఫంక్షన్ హాల్ నందుశనివారం రైస్ మిల్ యజమానులు,పరిశ్రమ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు,యువ నిపుణులు, అధికారులు, కీలక వాటాదారులతో జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా పౌర సరఫరాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైస్ మిల్లుల యజమానుల కార్యకలాపాల వైవిధ్యీకరణ ,విలువ జోడింపు అవకాశాలపై, విలువ జోడింపు ద్వారా కొత్త అవకాశాలను అన్వేషించడానికి, లాభదాయకతను పెంచుకోవడానికి ఏర్పాటుచేసిన ఎం.ఎస్.ఎం.ఈ అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా మిల్లింగ్‌లో ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌లో ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్న, అనుకున్నంత గా ఎదగలేదన్నారు. పగిలిన బియ్యంతో (బ్రోకెన్ రైస్) బియ్యం పిండి,బియ్యం స్నాక్స్ మురుగులు, పాపడ్స్, రైస్ క్రాకర్స్ తయారు చేయవచ్చు అన్నారు. అలాగే బీర్,ఆల్కహాల్ తయారీకి రా మెటీరియల్ గా ఇది ఉపయోగ పడుతుందన్నారు. బియ్యం తౌక్క (ఊక) బయోమాస్ ఎనర్జీ,సిలికా ఎక్స్‌ట్రాక్షన్ పరిశ్రమలకు వినియోగించవచ్చుఆన్నారు. వరి గడ్డి పశువుల ఆహారం, బయోగ్యాస్ ఉత్పత్తి, పేపర్, కార్డ్‌బోర్డ్ తయారీ వంటివి తయారు చేయడం జరుగుతుందన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువ ఉందన్నారు. మిల్లర్లు గ్రూపుగా ఏర్పడి బై-ప్రొడక్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టుకుంటే ఖర్చు తగ్గుతుందన్నారు. తద్వారా వినియోగదారులకు కూడా అందుబాటు ధరలో ఉత్పత్తులను విక్రయించడానికి విసులుబాటు కలుగుతుందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో అభివృద్ధి పదంలో ముందుకు వెళుతోందన్నారు. జిల్లాలో 207 రైస్ మిల్లుల వరకు ఉన్నాయని,మిల్లుల యజమానులను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి వారికి రైస్ ఆధారిత ఉప ఉత్పత్తుల పై అవగాహన కల్పించి యూనిట్ల స్థాపన ద్వారా మరింత జిడిపి సాధించవచ్చు అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు,ఎన్ ఆర్‌డి ఎన్‌ఆర్‌డిసి ప్రతినిధి శాంతన్,క్లస్టర్ కన్సల్టెంట్‌ఫణి,జిల్లా పరిశ్రమలశాఖఅధికారి యు.మంగ పతిరావు,సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, డీఎస్‌ఓ ఎన్ సరోజ,లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.నాగేంద్రప్రసాద్, విశాఖపట్నం ఎన్‌ఆర్డిసి జూనియర్ సైంటిఫిక్ మేనేజర్ జి.శంతను కుమార్, క్లస్టర్ కన్సల్టెంట్ ఫణి,లలిత ఇండస్ట్రీస్ శ్రీనివాస్, ఈస్ట్ గోదావరి ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఏఎస్ఓ రవిశంకర్, రైస్ మిల్లుల యజమానులు, ఎం ఆర్ ఎం ఎస్ ఎం ఈ ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చికెన్ వ్యర్థాల తరలింపుపై పోలీసుల ఉక్కుపాదం

**– 2 వాహనాలు సీజ్ – 11 మంది అరెస్ట్ : ఎస్ఐ ఆర్ శ్రీనివాస్ వెల్లడి**



పెదపాడు,మేజర్ స్యూస్ : ప్రజారోగ్యాని కి విఘాతం కలిగిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న ముఠాలపై పెదపాడు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గత రెండు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భాగంగా రెండు వాహనాలను పట్టుకొని,ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, నూజివీడు డిఎస్పీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాల మేరకు పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శుక్ర,శని వారాలలో నిర్వహించిన తనిఖీల్లో చికెన్ వ్యర్థాలతో నిండిన రెండు వాహనాలు పట్టు బడ్డాయి. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ. చికెన్ వ్యర్థాలను బహిరంగంగా, అక్రమ మార్గాల్లో తరలించడం వల్ల పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన రావడమే కాకుండా, ప్రమాదకరమైన బ్యాక్టీరియా వ్యాప్తి చెంది ప్రజారోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా, ఇది పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణమవుతుందని పేర్కొన్నారు. సహాయం కోసం సంప్రదించం దన్నరు. ఏదైనా సమాచారం ఉన్నట్లయితే వెంటనే మీ సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు.

# కల్తీ నెయ్యిపై వైసీపీ నాయకుల ఎదురుదాడి సిగ్గుమాలిన పని

**– టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మేఘలాదేవి ధ్వజం**



**కొయ్యలగూడెం, మేజర్ న్యూస్** పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడినట్లు ఆధారాలతో రుజువైనప్పటికీ వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు సిగ్గులేకుండా ఎదురుదాడికి దిగుతున్నారని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగిరెడ్ల మేఘలాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ, జగన్ దుశ్చర్యలను, అంబటి వాచాలతను ఆమె తీవ్రంగా విమర్శించారు. టీటీడీని, తిరుమల వ్యవహారాలను భ్రష్టు పట్టించడమై కాక, వాటి పవిత్రతను తమ ఐదేళ్ళ పాలనలో పరిరక్షించలేకపోయారని, ఆమె విమర్శించారు. వారు చేసిన నిర్వాకం మహా పాపానికి నిదర్శనమని ఆమె ఆగ్రహించారు. జగన్ తమ పార్టీలోని కరుడుగట్టిన వ్యవస్థలను నిందితులను పరామర్శించడంతో పాటు తమ విధులను చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులను దుర్భాషలాడుతూ ఉచ్చరిస్తున్నారని, ఇది ముమ్మాటికీ నేరమేనని ఆమె అన్నారు.

పోలీసు అధికారులపైన, ఇతర శాఖల నిజాయతీపరులైన అధికారులపైన జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న హెచ్చరికలను ప్రభుత్వం చట్టబద్ధంగా వ్యవహరించి, వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు.

# శ్రమకు సకాలంలో గౌరవం విబి - జి రామ్ జి లక్ష్యం

**– బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కబర్ధి వెల్లడి**



**పాలకొల్లు: మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించడం తోపాటు, గ్రామీణ స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోనే కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రూపకల్పన చేసిన వి బి-జి రాంజీ వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ ( గ్రామీణ ఉపాధి ,జీవనోపాధి హామీ ) పథకం అని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి,పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధి వెల్లడించారు. ఆయన శనివారం ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు భాగస్వామ్యం 60:40 నిష్పత్తిలో అమలు జరుగుతుందని,రైతు ,కూలీ ఇద్దరి సంక్షేమం ఈ పథకంలో ఉందన్నారు. ఈ పథకం గూర్చి కాంగ్రెస్, వామపక్ష పార్టీ నేతలు పార్టీల నేతలు చేస్తూ వస్తున్న అసత్య ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు.

విబి జి రామ్ జి పథకం ద్వారా గ్రామాల్లో వ్యవసాయానికి అత్యవసర సమయంలో 60 రోజులు విరామం ఉంటుందని చెప్పారు.100 రోజుల నుండి 125 రోజులు కు ఉపాధి పెరిగిందని, ప్రతి వారం వేతనాల చెల్లింపు ,ఏఐ ఆధారిత పర్యవేక్షణతో అక్రమాలపై నిషేధం వ్యవస్థలు ఉంటాయని తెలియజేశారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంచే వనరుల నిర్మాణంతో పాటు, జలభద్రతలో భాగంగా చెరువులు పూడికతీత, నీటి సంరక్షణ పనులు,విపత్తుల నివారణలో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనే లా గ్రామాన్ని సిద్ధం చేయడం, గ్రామ అభివృద్ధిలో భాగంగా పటిష్టమైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవన ఉపాధిలో భాగంగా ఉపాధి అవకాశాలను పెంచే వనరులు నిర్మాణం జరుగుతాయన్నారు. వికసిత భారత్ 2047 దిశగా సాగే ప్రయాణంలో గ్రామీణ భారతదేశంలో ఒక క్రియాశీలక భాగస్వాముగా వి బి జి రామ్ జి పథకం నిలబెడుతుందని బిజెపి మీడియా ప్రతినిధి కబర్ధి అన్నారు.

# చీర,సారె సమర్పించి మొక్కు తీర్చుకున్న మేయర్ నూర్జహాన్ పెదబాబు



**ఏలూరు,మేజర్ స్యూస్ :** స్థానిక తంగెళ్ళమూడి ప్రాంతంలో జరుగుతున్న శ్రీ గంగానమ్మ,శ్రీ మహాలక్ష్మమ్మ వినుకొండ అంకమ్మ,పోతురాజు బాబు గ్రామ దేవతల జాతర సందర్భంగా మేయర్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి శనివారం అమ్మవార్ల మేడలు వద్దకు వెళ్లిఅమ్మవార్లకు చీర సారే సమర్పించారు.ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్-ఎస్ ఎం ఆర్ పెదబాబు దంపతులు మాట్లాడుతూ ఏలూరు నగరంలో ఏడు ప్రాంతాల్లో గ్రామదేవతలసంబరాలు జరిగాయి అన్నారు. ఆరుప్రాంతాల్లో అమ్మవార్ల సంబరాలు ముగిశాయన్నారు. తంగెళ్ళమూడి అమ్మవారి సంబరాలుఆదివారంకుంభం పోయుట, సోమవారం కొర్ల బండి ఊరేగింపుతో ఏలూరు నగరంలో గత 100 రోజులకు పైగా జరుగుతున్న శ్రీగంగానమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, వినుకొండ అంకమ్మ,పోతురాజు బాబు గ్రామదేవతలసంబరాలుముగియ నున్నాయన్నారు. మరలా ఏడు సంవత్సరాల తర్వాత గ్రామ దేవతల సంబరాలు జరుగుతాయని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు.నగరపాలక సంస్థ మేయర్ గా నగర ప్రథమ పౌరురాలుగా ఏడు ప్రాంతాల్లో జరిగిన జాతర అమ్మవార్ల మెడల వద్దకువెళ్లి చీరసారే సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నామన్నారు. అమ్మవార్ల చల్లని దీవెనలు నగర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామన్నారు. శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాలతో నగరానికి వచ్చిన భక్తులందరికీ కార్పొరేషన్ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించామని కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నున్న స్వాతిశ్రీదేవి కిషోర్ మేయర్ వెంట ఉన్నారు.జాతర కమిటీ సభ్యులు మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులకు ఘన స్వాగతం పలికారు.

# ఏలూరు గడ్డపై ఎల్లప్పుడూ టిడిపి జెండా




-- ప్రజల్లో నిరంతరం ఉండే నాయకులే సూపర్ హీరోలు

-- జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజల్లో నిరంతరం ఉండే నాయకులే సూపర్ హీరోలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అభివర్ణించారు. అలాంటి హీరో రోల్‌ను పవర్‌ఫుల్‌గా పోషించేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు సంసిద్ధంగా ఉండాలంటూ ఆయన పిలుపునిచ్చారు. అలాగే పార్టీ ప్రతిష్టతను తమ భుజస్కందాలపై మోసే బాధ్యతను ప్రతీఒక్కరూ సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఏలూరు నియోజకవర్గ గడ్డపై ఎల్లప్పుడూ టిడిపి జెండాను రెపరెపలాడించే లక్ష్యంతో క్యాడర్ పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి,,, తన ప్రసంగంతో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై నగరంలోని టిడిపి డివిజన్ ఇన్‌ఛార్జులు, కో – ఇన్‌ఛార్జులు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, కో – ఇన్‌ఛార్జులు, కమిటీ సభ్యులను సన్నద్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కేవలం 18 నెలల కాలంలోనే 70కోట్ల రూపాయల నిధులతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామన్నారు. ఇక సంక్షేమ కార్యక్రమాల పరంపర నేటికీ కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటూ చెప్పనివాటిని కూడా ప్రజాఅవసరాల మేరకు అమలు చేస్తోన్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతోందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. రోజులో కొంత సమయం ప్రజల్లో ఉండేందుకు కేటాయించాలని శ్రేణులకు సూచించిన ఆయన అలా ఉండగలిగితేనే నాయకులుగా రాణించగలరని, లేకుంటే ప్రజలకు దూరమవుతారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో నగరంలో ఎక్కడా పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూస్తానన్న ఎమ్మెల్యే చంటి ఈ విషయంలో పార్టీ క్యాడర్ కూడా బాధ్యతతో భాగస్వాములవ్వాలని సూచించారు. కష్టించే కార్యకర్తలకెప్పుడూ న్యాయం చేసేందుకు ముందుటానని, ఆ దిశగా రానున్న రోజుల్లో కార్యకర్తలకు, వారి పిల్లలకు భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఓపికున్నంత వరకూ కార్యకర్తలకు, ప్రజలకు సేవ చేసేందుకే తన జీవితాన్ని అంకితం చేస్తానంటూ వెల్లడించారు. అలాగే మై టిడిపి యాప్‌తో పాటూ వాట్సాప్ ఛానల్‌ను కూడా ప్రతీ కార్యకర్తా కలిగి ఉండాలని సూచించారు. ఇదేసమయంలో వైసిపి నాయకుల తీరుపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారాయన... ఏలూరు ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వద్ద, పలు రోడ్ల వద్ద ధర్నాలు చేసిన వైసిపి నేతలు తాను విసిరిన సవాళ్ళనెందుకు స్వీకరించలేక పారిపోయారంటూ ప్రశ్నించారు. వైసిపికి 1శాతం ఓటుబ్యాంక్ తగ్గిందన్న బాధతోనే మాజీ సీఎం జగన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడిన ఆయన ఆ చేష్టలకు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటూ హెచ్చరించారు.

ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పలువురు డివిజన్ ఇన్‌ఛార్జులు గైర్హాజరవ్వడంపై అసహనం వ్యక్తం చేశారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటి చంటికి మంచిపేరు తీసుకుచ్చేలా క్యాడర్ వ్యవహరించాలంటూ ఈ సందర్భంగా ఆయన సూచించారు. సమావేశంలో మాలల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాస్, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు,నియోజకవర్గం అబ్జర్వర్ షేక్ మీరా,కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు : కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**అమరావతి, నర్సాపురం, మేజర్ న్యూస్:** ఐటీ,విద్యాశాఖ మంత్రినారా లోకేష్ దృష్టికి రాష్ట్రంలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలను తీసుకువెళ్లినట్లు రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు తెలిపారు. శనివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో పర్యటించి మత్స్యకారుల సమస్యలు,అవసరాలను తెలుసుకున్నానని ఆయన వివరించారు. శనివారం అమరావతిలో లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం రాష్ట్రంలోని మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి,వాటి పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.మత్స్యకార వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వంనుండి అందాల్సిన సహకారంపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చైర1మన్ కొల్లు పెద్దిరాజు వెల్లడించారు.

# ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



– రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు

**పోడూరు,మేజర్ న్యూస్:** ప్రజలు సంతోషాలతో మెలగాలనే ఉద్దేశంతో సురక్షిత తాగునీరు అందించడ మే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం వేడంగి గ్రామంలో విజ్జేశ్వరం నుంచి నేరుగా కలుషితం లేని గోదావరి నీటిని పాలకొల్లు నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాలకు 62.35 కోట్లతో ఇంటింటికి సురక్షిత తాగునీటి పథకం పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రి రామా నాయుడుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డిస్ట్రిబ్యూషన్ పనులకు 37.88 కోట్లు కలిపి మొత్తంగా 100. 23 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. కలుషితం లేని గోదావరి జలాలను ఇంటింటికి అందించాలనే అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో మంచినీటి పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గంలో అమరజీవి జలధార పథకం అమలు చేస్తున్నట్లుఆయన తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ నేరుగా సురక్షిత తాగునీరందించేలా, వేడంగి గ్రామంలో పనులకు శ్రీకారం చుట్టామన్నారు .ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆశయమన్నారు.జగన్ ఐదేళ్ల పాలనలో జలజీవన్ పథకం కింద, కేంద్రం నుండి వచ్చిన నిధులను కూడా సరిగ్గా, ఖర్చుపెట్టకపోగా, రాష్ట్ర వాటాను కూడా ఇవ్వలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే గోదావరి డెల్టా తాగునీటి అవసరాలను గుర్తించి, ముగిసిన జలజీవన్ పథకం గడువు 2027 వరకు పొడిగించినందుకు ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనికోరారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీలో రైతులతో మాట్లాడాలి

– అధికారులు వారి సమస్యలను తెలుసుకోవాలి

: జిల్లా కలెక్టర్ నాగరాణి



**తణుకు,మేజర్ న్యూస్ :** తణుకు మండలం తేతలి గ్రామ పంచాయతీ వద్ద శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ సమయంలో అధికారులు రైతులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకంలో అన్ని వివరాలు సక్రమంగా ఉన్నది, లేనిది చూసుకున్నారా, లేదా అడిగి తెలుసుకున్నారు. అన్ని సక్రమంగానే ఉన్నాయని, రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ పట్ల తమ ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి బయట ఉన్న రైతులకు ఫోన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏకీకృత కుటుంబ సర్వే ఏ విధంగా జరుగుతున్నది పరిశీలించి సర్వే,ఈ కేవైసీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంలో ఆర్డిఓ ఖైతిబ్ కైసర్ భానో, తణుకు తహసిల్దార్ డి.అశోక్ వర్మ, ఎంపీడీవో లోహిత్ సాగర్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు విద్యా సంస్థల చైర్మన్‌ను పరామర్శించిన విప్ నాయకర్



**హైదరాబాద్ / నరసాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి. విష్ణు రాజు తండ్రి డాక్టర్ కె.ఎస్.ఎన్.రాజు ఇటీవల దివంగతులైన విషయం విదితమే. శనివారం ప్రభుత్వ విప్, నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ హైదరాబాద్‌లో వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## విద్యార్థుల్లో మేధాశక్తి పెంచేందుకు మాక్ అసెంబ్లీ




**భీమడోలు,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం శ్రీ పథకం అమలుకు ఎంపికైన పాఠశాలల్లో ప్రత్యేకించిన కొన్ని అంశాలు విద్యార్థుల మేధాశక్తి పెంచేందుకు, వాస్తవ పరిస్థితుల్లో వివిధ అంశాల అధ్యయనానికి దోహదపడతాయని, పూళ్ళ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు భువనేశ్వర్ తెలిపారు. మండలంలో పిఎం శ్రీ పథకం అమలుకు పూళ్ళతో పాటు గుండుగొలను హైస్కూలు ఎంపికయ్యాయి.

పథకం అమలుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అంశాల వారీగా అందజేస్తుంది. దీనిలో భాగంగా విద్యాబోధన, వాస్తవ పరిస్థితుల అధ్యయనం, ఇతర అంశాలను అమలు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.దీనిలో స్పీకర్‌గా 9వ తరగతి విద్యార్థి పి పూజ, ముఖ్యమంత్రిగా పదవ తరగతి విద్యార్థి కె..యస్వంత్, ఉపముఖ్యమంత్రిగా 9వ తరగతి విద్యార్థి కె. బాలు, ప్రతిపక్ష నాయకుడిగా 9వ తరగతి విద్యార్థి టి.రాహుల్ వ్యవహరించారు. కార్యక్రమం రూపకల్పన,అమలను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు, హిమబిందు చేశారు. అసెంబ్లీ తరహాలోనే ప్రశ్నలు –జవాబులు, ప్రతిపక్ష సభ్యుల నిలదీతలు, స్పీకర్ స్థానం వద్దకు అసంతృప్తి చెందిన సభ్యులు దూసుకురావటం, నినాదాలు చేయటం వంటి అంశాలను చేపట్టారు. పలువురిని ఈ కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# వృద్ధునికి 108 సిబ్బంది ఆపన్న హస్తం






### – రూ.11,500 నగదు పోలీసులకు అప్పగింత

**భీమడోలు,మేజర్న్యూస్ :** భీమడోలు 108 వాహనం సిబ్బంది అపస్మారక స్థితిలో స్పృహ కోల్పోయి ఒంటరి గా ఉన్న గుర్తుతెలియని సుమారు 70 సంవత్సరాల వృద్ధుని కాపాడేందుకు చేసిన ప్రయత్నం, ఇదే క్రమంలో అతని వద్ద దొరికిన వేలాది రూపాయల నగదును వృద్ధుని కుటుంబ సభ్యులకి అందజేయాలని కోరుతూ సదరు నగదును భీమడోలు పోలీసులకు అందజేసిన నిజాయితీని పలువురు అభినందించారు. 108 వాహనం సిబ్బంది డ్రైవర్ సుబ్బారావు,వాహనం అత్యవసర సేవలు టెక్నీషియన్ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు. వారి వాహనానికి భీమడోలు రైల్వే గేట్ సమీపంలో గల సిమెంట్ బెంచ్ పై గుర్తుతెలియని వృద్ధుడు ఒకరు అపస్మారక స్థితిలో స్పృహ కూలిపోయి ఉన్నట్టు సమాచారం అందింది. తక్షణమే స్పందించిన 108 సిబ్బంది అక్కడ కి చేరుకుని స్పృహ కోల్పోయి ఉన్న వృద్ధునికి ప్రధమ చికిత్స అందజేశారు. పరిస్థితి విషమంగా ఉన్నట్టు గుర్తించి ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లారు.

అతనికి వైద్య సహాయం అందటం ప్రారంభమయ్యేంతవరకు వృద్ధునికి సహాయకులుగా ఉన్నారు. అనంతరం అతని వివరాల కోసం అతనితో పాటు ఉన్న సంచిని వెతికారు. దానిలో స్పృహ కోల్పోయిన వృద్ధుని సంచిలో అతను ద్వారకా తిరుమల దేవస్థానానికి వెళ్లి తిరిగి వెళ్లే క్రమంలో భీమడోలు రైల్వే గేట్ వద్దకు చేరుకుని ఉన్నట్టు భావించారు. సంచిలో అరటి పళ్ళు, కొబ్బరి చిప్పలు,ప్రసాదం ఉన్నట్టు గుర్తించారు. వీటికి అదనంగా రూ.11,500 నగదును కూడా గమనించారు.తక్షణమే సమాచారాన్ని పోలీసులకు తెలియజేశారు.వారి సూచనల మేరకు నగదును శనివారం సాయంత్రం భీమడోలు స్టేషన్లో అప్పగించారు.

# తేనెటీగల పెంపకంపై శిక్షణా తరగతులు



**ఉండి,మేజర్న్యూస్:** ఉండి కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో రెండవ విడత శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాల్లో తేనెటీగల పెంపకాన్ని చేపట్టి ఆదాయం పొందుతున్న విశ్రాంత ఉద్యోగి కె.సత్యనారాయణ తేనెటీగల పెంపకం,అమ్మడంలో ఆయన అనుభవాలను శిక్షణ పొందే వారితో పంచుకున్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం, జిల్లా అధికారి కె.వి.జి. యాదవ్ తేనె ఉప ఉత్పత్తుల్లో ఏవిధంగా ఆర్థిక సహాయాన్ని ఈ పథకం కింద అందించగలరు.

పలు రకాల ఆహార పరిశ్రమల ప్రాసెసింగ్ యూనిట్లు గురించి వివరించడం జరిగింది. గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రాం డైరెక్టర్ సుభాష్ కిరణ్ శిక్షణ పొందేవారు తేనె ఉప ఉత్పత్తుల మీద ఆసక్తి పెట్టినట్లయితే డిమాండ్ ఎక్కువగా ఉంది కావున అధిక లాభాలు పొందడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు.డా. పి. వినయ లక్ష్మీ సేంద్రీయ వ్యవసాయం, సమీకృత వ్యవసాయ విధానంలో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు తేనెటీగల పెంపకాన్ని చేపట్టినట్లయితే రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో కె వి కే శాస్త్రవేత్తలు డా. ఏ. శ్రీనివాసరావు, డా. ఆర్. బిందు ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం





### – రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యం – త్వరలో సుప్రీంకోర్టు తీర్పు
### – ఎంపీ పుట్టా మహేష్ ,ఎమ్మెల్యే కామినేని,ఎమ్మెల్సీ జయమంగళ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు కష్టం కలగకుండా సమస్యలకు పరిష్కారం చూపుతూ, అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కైకలూరు నియోజకవర్గం, మండవల్లి మండలం పులపర్రు గ్రామంలో మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి శనివారం ఎంపీ శంకుస్థాపన చేశారు. 25 లక్షల ఎంపీ లాడ్స్ నిధుల నిర్మించే ఈ మల్టీ పర్పస్ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్,ఎమ్మెల్సీ జయమంగళం వెంకట రమణతో కలిసి భూమి పూజ చేసిన ఎంపీ అనంతరం జరిగిన సభలో మాట్లాడారు.కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతుల ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వంత ఖర్చులతో సుప్రీం కోర్టులో లాయర్లను నియమించి వాదనలు వినిపించి, కొల్లేరు రైతులకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కొనియాడారు.మల్టీ పర్పస్ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఎమ్మెల్సీ జయమంగళం వెంకట రమణ ధన్యవాదాలు తెలిపారు.అనంతరం చావలిపాడు గ్రామంలో స్మశాన వాటిక శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు.స్మశాన వాటికలకు స్థల సమస్య లేకుండా 51కొత్త స్మశాన వాటికలకు అనుమతులు మంజూరు చేసామని చెప్పారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలతో పాటు, కొల్లేరు రైతు సంఘం ప్రతినిధులు యేసురాజు ఇతర నేతలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై బాలికలకు అవగాహన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శనివారం అమీనా పేటలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహం-2 నందు “బాల్య వివాహాల నిరోధం” వందరోజుల అవగాహన కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపైన,మహిళా చట్టాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని చిన్న వయసులో వివాహాలు నిర్వహించి వారి భవిష్యత్తు మీద భారం మోపద్దని సూచించారు. చిన్నతనములో వివాహాలను నిర్వహించడం వల్ల కుటుంబ భారము పిల్లలపై పడుతుందని, శారీరక, మానసిక ఎదుగుదల లేక కుటుంబ నిర్వహణలో సతమతమౌ తారని, వివాహ వయసు అనగా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పి.రత్నరాజు, హాస్టల్ వార్డెన్ శ్రీమతి సర్వమంగళ తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి సమయమైనా ఇంటి పన్నుల వసూల్లో అధికారులు



**ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటి పన్ను కుళాయి వసూళ్ల కోసం శనివారం రాత్రి కూడా అధికారులు పనిచేస్తున్నారు. ఇంటి పన్ను చెల్లించాలంటూ ఉంగుటూరు డిప్యూటీ ఎంపీడీవో జి రమేష్ బాబు,పంచాయతీ అధికారులతో ఉంగుటూరులో ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. ఇంటి పన్నులు చెల్లించి అధికారులకు సహకరించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొడ్డు వెంకట రవిచంద్ర కుమార్, సచివాలయ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి మంచినీటి పరికరం బహూకరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** పట్టణంలోని 4వ వార్డు ఇందిరానగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి నవమ వార్షికోత్సవం ఈనెల 9న జరగనున్న సందర్భంగా ఆలయ నిర్మాణకర్త, వారధి ట్రస్ట్ వ్యవస్థాపకులు వలవల తాతాజీ విజ్ఞప్తికి స్పందించి శనివారం యువ ఛార్టర్డ్ అకౌంటెంట్, శ్రీ మద్ది ఆంజనేయ మ్యాక్స్ వ్యవస్థాపకులు దాకారపు కృష్ణ వేడినీరు, చల్లని నీరు, సమశీతల నీటిని అందించే పరికరాన్ని శ్రీ మద్ది ఆంజనేయ మ్యాక్స్ ప్రతినిధులు అందించారు. వలవల తాతాజీ మాట్లాడుతూ దాకారపు కృష్ణ దాతృత్వాన్ని కొనియాడారు.

సామాజికవేత్త కే ఎల్ ఎన్ ధన కుమార్ మాట్లాడుతూ దాకారపు కృష్ణ, వలవల తాతాజీలు వారి ఇష్ట దైవమైన ఆంజనేయస్వామి అనుగ్రహంతో నవమ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. దాత దాకారపు కృష్ణ మాట్లాడుతూ స్వామిని దర్శించే భక్తులకు మంచినీటి సౌకర్యం అందించడం ఎంతో తృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమద్ది ఆంజనేయ మ్యాక్స్ ప్రతినిధులు పాములపర్తి శ్రీనివాస్, షేక్ యాకూబ్, వారధి ట్రస్ట్ ప్రతినిధులు వలవల మేరీ సుశీల, బసవరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐ హీరోలు రాబోతున్నారు





**– ఎంపీ పుట్టా మహేష్ , ఎమ్మెల్యే కామినేని,ఎమ్మెల్సీ జయమంగళ**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** హీరోలు, నటులు నటించాల్సిన అవసరం లేకుండా ఏఐ టెక్నాలజీతో ఒరిజినల్ నటుల రూపు రేఖలతోనే క్యారెక్టర్లను తయారుచేసి వాటితోనే సినిమాలు తీసే రోజులు త్వరలోనే వస్తాయన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. శనివారం కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎఐ కంప్యూటర్ ల్యాబ్ ను ఎంపీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ.. మారుతున్న కాలంతో పాటు విద్యార్థులు కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంలోని యువతకు విద్యతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే విధంగా కృత్రిమ మేధ నైపుణ్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఏఐ లాబ్స్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థి దశలోనే యువతకు ఏఐ నైపుణ్యాలు అందించేందుకు ఏలూరు పార్లమెంట్ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, 4 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ ల్యాబులు ఏర్పాటు చేయించే కార్యక్రమం చేపట్టామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విజన్ కు అనుగుణంగా, ఏలూరు పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలు నేర్పించి వారికి ఉన్నతమైన భవిష్యత్తు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని చెప్పారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ, కమ్మిలి విఠల్ రావు, స్థానిక నేతలు, ఓఆర్ఆర్సి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి ఎమ్మెల్యేలకు ఆహ్వానం





**జంగారెడ్డిగూడెం,మేనేజర్న్యూస్:** జంగారెడ్డిగూడెం 4వ వార్డు ఇందిరానగర్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి నవమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను ఆలయ నిర్మాణ కర్త వలవల తాతాజీ, ఆహ్వాన కమిటీ సభ్యులతో చింతలపూడి, పోలవరం శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజులకు కార్యక్రమాలకు హాజరు కావలసినదిగా కోరుతూ ఆహ్వాన పత్రికలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వైద్య శిబిరాలను పట్టణ, రూరల్ ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ ప్రజలు కూడా వీటిని వినియోగించుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం సాయిస్ఫూర్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరం సేవలను ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ సంకు మురళీకృష్ణ, డాక్టర్ వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే గుండె సంబంధిత ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని దీనిని వినియోగించు కోవాలని డాక్టర్ ఎస్ వేణు తెలిపారు.

## రానున్న రోజుల్లో లంక గ్రామాలు రూపు రేఖలు మారుస్తాం



**వ ం డ ´ వ ల్లి /కైకలూరు, మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, ఎంపీ పుట్ట మహేష్ కుమార్‌తో కలిసి మండవల్లి మండలం పులపర్రు గ్రామములో నూతన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణమునకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు కొల్లేరు లంక గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపిన ఘనత కూటమిదే అని అన్నారు. రానున్న రోజుల్లో లంక గ్రామాలు రూపురేకలు మారుస్తానని అన్నారు. కొల్లేరు వాసులకు నాకు మధ్య దూరం పెంచటానికి కొన్ని మీడియా సంస్థలు ప్రయత్నాలు చేసి విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, నియోజకవర్గ టిడిపి కన్వినర్ వీరమల్లు నరసింహారావు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి: సిఐటియు



**వాసవి పెనుగొండ, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, 5 సంవత్సరాలకు పైగా సేవలు అందించిన వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె సందర్భంగా చినమల్లం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.రఘుపతిరావును కలిసి సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగాఎస్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలనికార్మికుల జీతాల్లో తక్షణ పెంపు అమలు చేయాలని టెండర్లపై హైకోర్టు తీర్పును అమలు చేయాలని జీఓలు 132, 142, 680లను పూర్తిగా అమలు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయమైన డిమాండ్లను తక్షణం తీర్చాల కోరారు. లేకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. సీఐటీయూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై దృష్టి సారించి, వారి హక్కులను సాధించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సాయి, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకోవాలి : ఎస్ఐ జయలక్ష్మి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే క్రమంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని పట్టణ ఎస్ఐ సీహెచ్ జయలక్ష్మి సూచించారు. స్థానిక ఎస్.ఎన్.ఎస్ (లెనిన్)హై స్కూల్‌లో శనివారం పదవ తరగతి విద్యార్థుల కోసం చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి విద్యార్థులకు చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కల్పించడంతో పాటు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవరచుకోవాలని, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆమె సూచించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే చట్టపరమైన సమస్యలు, బాలల హక్కులు, పోక్సో చట్టంగురించి విద్యార్థులకు వివరించారు. చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు .మంచి పౌరులుగా ఎదగడానికి చట్టాల పట్ల కనీస జ్ఞానం అవసరమని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను జయలక్ష్మి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యూ. పెద్దిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్






**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ద్వారకాతిరుమల మండలం ఐ.యస్.జగన్నాథపురంలోని శ్రీ కనకవల్లీసహిత లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంలో తొలుత రాష్ట్ర పౌర సరఫరాలు శాఖ మంత్రి ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు వారికి ఆలయ పాలకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు.

ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి గర్భాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించి,తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్చ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ శ్రీకనకవల్లీ సహిత లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని, ప్రజలు అంతా సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవించాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ -2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, పశ్చిమగోదావరి జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు,ఆలయ ట్రస్టీ ప్రతినిధులు, ఆలయ అధికారులు, వేదపండితులు, కూటమి నాయకులు,భక్తులు, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడి మృతిపై విచారణ చేసి న్యాయం చేయాలి

**– జిల్లా కలెక్టర్‌ను కోరిన మృతి చెందిన గురుకుల విద్యార్థి తల్లితండ్రులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పెదవేగిలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న అజిత్ మరణంపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలనీ అజిత్ తల్లితండ్రులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కోరారు. స్థానిక కలెక్టర్‌లో శనివారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్విని అజిత్ తల్లితండ్రులు కలిసి తమ కుమారుడిది ఆత్మహత్య కాదని, తమ కుమారుడి మృతిపై సమగ్ర విచారణ చేయించాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. అజిత్ మృతి విషయంపై సమగ్ర విచారణ చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటానని అజిత్ తల్లితండ్రులకు కలెక్టర్ వెట్రిసెల్వి హామీ ఇచ్చారు.

# -రూ.30 లక్షల ఎంపి నిధులతో అత్యాధునిక అంబులెన్స్





**– ఆసుపత్రి అధికారులకు అందించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల ,ఎంపి 'పుట్టా '**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి శనివారం ఎంపి సౌజన్యంతో (ఎంపినిధులు) సుమారు రూ 30 లక్షలతో అత్యాధునిక అంబులెన్స్‌ను రాష్ట్ర పౌరసరఫరాలశాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాప్రధానఆసుపత్రి అధికారులకు లాంఛనంగా అందజేశారు. ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, ఏపి వడ్డి కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ఏపియస్ఆర్టీసీ విజయవాడ-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు సంయుక్తంగా పాల్గొన్నారు. ఏలూరు పార్లమెంటు సభ్యులు నిధులు నుండి రెండుఅంబులెన్స్ మంజూరైనను మొదటి అంబులెన్స్ వాడుకలోకి తేవడానికి ఆలస్యం అవ్వటం పట్ల ఇంచార్జ్ మంత్రి అసహనం చేశారు. అంబులెన్స్ లో లోపల ఉన్న సౌకర్యాలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.రెండవ అంబులెన్స్ ఈనెల చివరినాటికి వాడుకలోకి తీసుకురావాలనిఅధికారులకు జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు.ఈ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి అంబులెన్స్ అందించడం పట్ల ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ను ఇంచార్జ్ మంత్రి అభినందించారు.– మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీలు –జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఇంచార్జ్ అవుట్ పేషెంట్లతో మాట్లాడుతూ ఏ ఊరు నుండి వచ్చారని, ఆస్పత్రిలో వైద్యసేవలు ఏలాఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు ఎక్కువ సేపు ఉండటం చూసి అసహనం వ్యక్తం చేస్తూ, గర్భిణీ స్త్రీలు వచ్చిన వెంటనే ఒక లేడీ సహాయంతో వైద్యులు దగ్గర తీసుకువెళ్ళి వైద్యసేవలు అందించాలనిఆ దేశించారు.వైద్యసేవలు పొంద డానికి వైద్యులు దగ్గరికి వెళ్ళే రిజిస్ట్రేషన్ కౌంటరు లైన్లో ఉన్న రోగులతో ఇంచార్చి మంత్రి మాట్లాడారు.ఎక్స్‌రేలు ఒక్క పూట మాత్రమే తీస్తున్నారని దీనివలన చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఒక రోగి బంధువు ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రెండు పూటలు ఎక్స్‌రేలు తీసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఇంచార్జ్ మంత్రి ఫిర్యాదులు వస్తే తక్షణం పరిష్కారం చూపాలని కాలయాపనలు చేస్తే పరిస్థితి జఠిలం అవుతుందని, రెండవ పూటకూడా ఎక్స్ రేలు తీసేలా చర్యలు చేపట్టి పూర్తిస్థాయిలో నివేదికలు అందించాలని హాస్పిటల్ సూపర్డెంటును జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మందులు కొరత లేకుండా చూడాలని, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జుత్తుగ నాగరాజు, డిసియం యస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఏలూరు ఉడా చైర్మన్ పెద్దిబోయిన వాణిశివ ప్రసాదు,కో –ఆప్షన్ సభ్యులు యస్.యం.ఆర్. పెదబాబు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ యస్ డా.బి.పాల్ సతీష్ కుమార్,ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్ ఇంచార్చి సూపర్డెంటు డా.యం.రవిచంద్ర, తహశీల్దారు కె.గాయత్రి దేవి, ఏపియంయస్ ఐ డిసి ఇఇ ఓ.యస్. వై.రాజబాబు, జిల్లా రెడ్ క్రాసు చైర్మన్ డా.యం.బి.యస్.వి. ప్రసాదు, వైస్ చైర్మన్ జె. సత్యనారాయణ రాజు, ప్రభుత్వ వైద్యాధికారులు, సిబ్బంది,కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏఎస్పీ సుస్మితకు ఘనసన్మానం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కామవరపుకోట శ్రీ వీరభద్ర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మితకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వీరభద్ర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి సుస్మిత స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలోనే ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు, కాంట్రాక్టర్ తీరుపై ఎంపి మహేష్ ఆగ్రహం





**– ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల నాణ్యతలో రాజీ లేదు**

**– కేంద్ర రైల్వే మంత్రి,అవసరమైతే ప్రధాని దృష్టికి తీసుకువెళతాం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడబోమన్నారు.ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు రైల్వే స్టేషన్లో జరుగుతున్న ఆధునీకరణ పనులను ఎంపీ శనివారం తనిఖీ చేశారు. దేశవ్యాప్తంగా 'అమృత్ భారత్ స్టేషన్" పథకంలో భాగంగా పలు రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 21.30 కోట్లతో ఏలూరు రైల్వే స్టేషన్లో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనుల తీరుపై గతంలో కూడా ఎంపీ తనిఖీ చేసి పలు సూచనలు చేయటం జరిగింది. పనులు తుది దశకు చేరుకుంటున్న సమయంలో శనివారం మరోసారి పరిశీలనకు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జరుగుతున్న పనులను పరిశీలించి పనుల నాణ్యత పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లోరింగ్ పనులు, వెయిటింగ్ హాలు, టాయిలెట్స్ సహా జరుగుతున్న, పూర్తయిన పనుల్లో పలు చోట్ల నాసిరకం సామాగ్రి వాడారంటూ ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేపట్టిన కాంట్రాక్టరు ఎంపీ తనిఖీ సమయంలో హాజరు కాలేదు.అదే సమయంలో అక్కడికి చేరుకున్న మీడియా ప్రతినిధులతో ఎంపీ మాట్లాడుతూ.. పనుల తీరుపై తాను గమనించిన విషయాలను ముఖ్యమంత్రి, కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకు వెళతానన్నారు. వచ్చే నెలలో మరోసారి తనిఖీ చేసి అప్పటికే మార్పు లేకుంటే విజిలెన్స్ విచారణ కోరి, కాంట్రాక్టరుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు, కాంట్రాక్టరు నాసిరకం పనులతో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని, అవసరమైతే ప్రధానమంత్రి దృష్టికి కూడా తీసుకువెళతానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**– 2 స్కూటీలు రూ.2.02 లక్షల విలువైన సొత్తు స్వాధీనం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యం.రవిచంద్ర పర్యవేక్షణలో,మహిళా సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగుతోంది. కాగా శనివారం శక్తి టీం సభ్యులు ఏలూరు పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఒక స్కూటీపై ఉన్న ఇద్దరు యువకులు పోలీసులను చూసి భయంతో పారిపోవడానికి ప్రయత్నించారు. వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన శక్తి టీం సభ్యులు వెంటనే వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితులు ప్రయాణిస్తున్న 2 స్కూటీ లను తనిఖీ చేయగా, అందులో నిషిద్ధ గంజాయి లభ్యమైంది. దీనిపై శక్తి టీం వెంటనే ఏలూరు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్‌కి సమాచారం అందించారు. టూ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితులను తహసిల్దార్ సమక్షంలో అదుపులోకి తీసుకున్నారు.

– స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు –గంజాయి 300 గ్రాములు విలువ సుమారు 1,500 2 స్కూటీ వాహనాల విలువ సుమారు 2లక్షల నగదు రూ.1,400 మొత్తం విలువ 2,0,2900 నిందితులపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లుగా ఎస్ఐ రామ కృష్ణ తెలిపారు.సమయస్ఫూర్తితో వ్యవహరించి గంజాయి ముఠాను పట్టుకున్న శక్తి టీం సభ్యులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి రవాణా లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# హమాలీలకు పని భద్రతో కూడిన చట్టం చేయాలి



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** హమాలీలకు పని భద్రతతో కూడిన చట్టం చేయాలని ఇఫ్టూ డివిజన్ అధ్యక్షులు యడ్లపల్లి బొజ్జయ్య డిమాండ్ చేశారు. ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ ప్రతులను శనివారం స్థానిక గవర్నమెంట్ టింబర్ డిపో హమాలీలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బొజ్జయ్య మాట్లాడుతూ దేశంలో కోట్లాదిమంది హమాలీ కార్మికులు రవాణా రంగంలో కీలకపాత్ర పోషిస్తున్న వారికి పని, ఉపాధి భద్రతలు లేకపోవడం చాలా దారుణమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగేష్, మహిమారావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి : జీఎస్‌పీ



**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు ముంపులో గల అవార్డు పాసైన భూములకు భూ నష్ట పరిహారం చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంధం ప్రసాద్ కోరారు.శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2017 లో సర్వే చేసి అవార్డు పాసైన భూములకు నేటికి నష్ట పరిహారం చెల్లించలేదని,భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.41 కాంటూరు లెవెల్ లో ఉన్న నిర్వాసితులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.2022 వరదలను దృష్టిలో పెట్టుకొని ముంపుకు గురైన గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడ్వైజర్ పైదా రమేష్,మిరియాల శ్రీనివాసరావు, కుడియం శివరాజు, పూరేం వెంకటేష్,వినోద్,నాగేశ్వరరావు పాల్గొన్నారు.